ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అధికార భాష తెలుగు -అధికార భాషా సంఘం - నలుగురు సభ్యుల నియామకం - వాహనం అద్దె భత్యం సభ్యుల నియామకం ఉత్తర్వులు జారీ .

యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (.సా అ .భా) శాఖ

జి.ఓ .ఆర్ .టి .నెం.68 తేది : 17 .03 .2023

పరిగణన పత్రము:

1. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 25, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, తేది: 28.10.2022.
2. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 26, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, తేది: 27.12.2022.
3. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 2, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, తేది: 08.02.2023 .
4. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 25, సాధారణ పరిపాలన (పొలిటికల్ .ఎ) శాఖ , తేది :22 .02 .2018.

****

ఉత్తర్వు :

పై ఒకటవ పరిగణన పత్రం ప్రకారం రాష్ట్రంలో అధికార కార్యకలాపాల నిమిత్తం, అధికార భాష యైన తెలుగును పరిపాలనలో ఇతోధికంగా ఉపయోగించడానికి తగువిధంగా చర్యలు చేపట్టడానికి, పరిపాలనలో తెలుగు వాడుక ప్రగతి సమీక్షించి, ప్రభుత్వానికి తగు సూచనలు, సిఫార్సులు చేయుటకు 1966వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం 5(1)వ విభాగాన్ననుసరించి, ప్రభుత్వం అధికార భాషా సంఘానికి అధ్యక్షునిగా శ్రీ పి విజయ బాబు గారిని నియమించడమైనది .

2. పైన రెండవ పరిగణన పత్రం ప్రకారం డా గాజులపల్లి రామచంద్రా రెడ్డి గారిని , ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యునిగా నియమించడం జరిగింది .

3. పైన మూడవ పరిగణన పత్రం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార భాషా సంఘానికి ఈ దిగువ తెలిపిన మరియొక ముగ్గురు వ్యక్తులను సభ్యులుగా రెండు సంవత్సరములు కాల పరిమితితో నియమించడం జరిగింది.

1. డా . కత్తి వెంకటేశ్వర్లు గారు .
2. డా . తవ్వ వెంకటయ్య గారు
3. డా . డి మస్తానమ్మ గారు

4. పైన నాల్గవ పరిగణన పత్రం ప్రకారం, సాధారణ పరిపాలన (పొలిటికల్ .ఎ) శాఖ వారు గౌరవ వేతనం , ఇంటి అద్దె భత్యం మరియు ఇతర భత్యాలు రాష్ట్రంలో వున్నా త్రిసభ్య సభ్యులు కమిషన్ అనగా ఎస్సి, బిసి కమిషన్ , ఎస్టి కమిషన్ మరియు, మహిళా కమిషన్ వారికీ నియమించడం జరిగింది.

(తిప్పిచూడుము)

1. గౌరవ వేతనం – రూ. 1 ,00, 000 నెలకు (లక్ష రూపాయలు మాత్రమే)
2. స్థిర ఇంటి అద్దె భత్యం - రూ.25, 000 నెలకు (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
3. వాహనపు అద్దె - రూ.25, 000 నెలకు (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

5. ప్రభుత్వం పై అంశాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప, ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు 1) డా గాజులపల్లి రామచంద్రా రెడ్డి గారు 2) డా . తవ్వ వెంకటయ్య గారు 3) డా . డి మస్తానమ్మ గారులకు. ఈ క్రింది పేర్కొన్న విధముగా గౌరవ వేతనం, ఇంటి అద్దె భత్యం మరియు ఇతర భత్యాలు అందించడానికి నిర్ణయించడమైనది.

1. గౌరవ వేతనం – రూ. 1 ,00, 000 నెలకు (లక్ష రూపాయలు మాత్రమే)
2. స్థిర ఇంటి అద్దె భత్యం - రూ.25, 000 నెలకు (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
3. వాహనపు అద్దె - రూ.25, 000 నెలకు (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

6 . సందాలకులు , భాషా సాంస్కృతిక శాఖ వారు , ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ వారు పైన 4వ పేరాలో పేర్కొన్న గౌరవ వేతనం, ఇంటి అద్దె భత్యం మరియు ఇతర భత్యాలు ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులకు తగువిధంగా ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించడమైనది .

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీద జారీచేయడమైనది)

రజత్ భార్గవ
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

ప్రతులు :-

గౌరవ సభ్యులు :
డా. గాజులపల్లి రామచంద్రా రెడ్డి
డా తవ్వ వెంకటయ్య గారు .
డా డి ,మస్తానమ్మ గారు .సందాలకులు , భాషా సాంస్కృతిక శాఖ , విజయవాడ
ద్వారా పంపించడమైనది
అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘము,
సందాలకులు , భాషా సాంస్కృతిక శాఖ , విజయవాడ.
పే అండ్ అకౌంట్స్ అధికారి ,విజయవాడ / ఉప పే అండ్ అకౌంట్స్ అధికారి, సచివాలయ శాఖ
కమీషనర్, సమాచారా పౌర సంబంధాల శాఖ , విజయవాడ (పత్రిక ప్రచురణ గురించి)
అకౌంటెంట్ జనరల్ , విజయవాడ, ఆ.ప్ర

నకలు:

యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (ఓ .పి) శాఖ
స్టాక్ ఫైల్

// ఉత్తర్వుల మేరకు :: జారీచేయడమైనది //

వి.వి.సుబ్బారెడ్డి
విభాగాధికారి